నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

## ఏ గుర్తింపు కార్డునైనా ఫోర్జరీ చేస్తారుగా

### ఈసీకి సుప్రీంకోర్టు ప్రశ్న

న్యూఢిల్లీ, జులై 28 (నమస్తే ఉదయం)



ఓటరు నమోదు కోసం ఆధార్, ఎలక్టర్స్ ఫొటో ఐడెంటిటీ కార్డ్ (ఈపీఐసీ)లను నిర్ణయాత్మక గుర్తింపు రుజువులుగా ఎన్నికల కమిషన్ అనుమతించకపోవడంపై సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈసీని నిలదీసింది.

సంపుటి: 2 | సంచిక: 352 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 29 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

# కేంద్ర వైఖరిపై ఢిల్లీలో భారీ ధర్నా

## సర్పంచ్ ఎన్నికలకు బ్రేక్... తెలంగాణ కేబినెట్‌లో కీలక నిర్ణయం



హైదరాబాద్, జులై 28 (నమస్తే ఉదయం)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు కొలిక్కి వచ్చే వరకు వాయిదా పడే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేయనున్నారు. రాష్ట్రపతి, ప్రధానితో పాటు ఇండియా కూటమి మద్దతు కోరనున్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీల బీసీ నాయకులు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎన్నికలు ఆలస్యమైతే నిధుల విడుదలలో ఇబ్బందులు వస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తీవ్ర సందిగ్ధత నెలకొంది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ విషయంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇది ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ఒక ప్రముఖమైన పరిణామంగా కనిపిస్తోంది.

బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఢిల్లీలో భారీ ధర్నా చేయాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలో.. ఆగస్టు 5వ తేదీన మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడ వారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. అంతేకాకుండా.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇండియా కూటమిలోని ఇతర పార్టీల మద్దతును కూడా కోరనున్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర అసెంబ్లీలో ఇప్పటికే ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లు ప్రస్తుతం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. మరోవైపు, రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు ఇచ్చిన గడువు కూడా పూర్తైంది. ఈ నేపథ్యంలో.. తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

### రాజకీయ పార్టీలకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు..

కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని అన్ని పార్టీలలోని బీసీ నాయకులు అందరూ బీసీ రిజర్వేషన్ల కోసం ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదే అంశంపై ఆగస్టు 5, 6, 7వ తేదీలలో ఢిల్లీలో నిరసన తెలుపుతామని, తమతో కలిసి రావాలని అన్ని పార్టీల బీసీ నాయకులను ఆహ్వానించారు. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా రాష్ట్రంలో కుల గణన చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమైతే, వాటికి అందాల్సిన నిధుల విడుదలలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



# మోడీ కాదు... రాహుల్ కన్వర్టెడ్

### కులగణన అంతా తప్పుల తడక

### రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం

### మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

హైదరాబాద్, జులై 28 (నమస్తే ఉదయం)

మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు-

..మిగతా 2లో

# బనకచర్ల పనులు చేపట్టలేదు

### రాజ్యసభలో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ, జులై 28 (నమస్తే ఉదయం)



పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ- రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు- తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్ర

### కార్యకర్తలతో కలిసి సమావేశాలు

### జులై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు



హైదరాబాద్, జులై 28 (నమస్తే ఉదయం)

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జులై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జులై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగిలో

..మిగతా 2లో



## పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

### ట్రంప్ జోక్యంపై పరోక్షంగా

### లోక్‌సభకు జైశంకర్ వివరణ

న్యూఢిల్లీ, జులై 28 (నమస్తే ఉదయం)

భారత్-పాక్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంతమాత్రం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశంకర్ పాల్గొంటూ.. కాల్పుల విరమణకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని చెప్పారు. అమెరికా మధ్యవర్తిత్వంపై వస్తున్న ఊహాగానాలను కొట్టివేశారు. ఏప్రిల్ 22- జూన్ 17 మధ్య ప్రధానమంత్రి మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణలు జరగలేదని సభకు వివరించారు. భారత్-పాక్ మధ్య డైరెక్ట్ కమ్యూనికేషన్ అనంతరమే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చినట్టు- చెప్పారు. ఇందులో మూడో పార్టీ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కాల్పులపై భారత్ విరుచుకుపడటంతో కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాంటూ పాక్ నుంచి భారత ప్రభుత్వానికి ఫోన్ కాల్స్ వచ్చాయని, అయితే ప్రొటోకాల్ ప్రకారం ఇలాంటి సమాచారం అధికారికంగా పాకిస్థాన్ డీజీఎంఓ నుంచి రావాలని ఇండియా పట్టు-పట్టిందని జైశంకర్ సభకు తెలిపారు. లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం వెనుక భారత దౌత్యానికి క్రెడిట్ దక్కుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదానికి చిరకాలంగా పాకిస్థాన్ మద్దతిస్తున్న విషయాన్ని ఇండియా బలంగా ప్రపంచ దేశాల ముందుకు తీసుకువెళ్లిందన్నారు. ప్రపంచానికి పాకిస్థాన్ నిజస్వరూపం వెల్లడించడంలో సక్సెస్ అయ్యామని

..మిగతా 2లో





## పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్!

### జమ్మూలోని దాచిగామ్‌లో ఎదురుకాల్పులు

### 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..

### పహల్గామ్ ఉగ్రవాదులు ముగ్గురు హతం

శ్రీనగర్, జులై 28 (నమస్తే ఉదయం)

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకులైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో

..మిగతా 2లో

# విద్యుత్ రంగంలో సమూల మార్పులు తెస్తున్నాం

## ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్

**హైదరాబాద్, జూలై 28 (నమస్తే ఉదయం):** విద్యుత్ రంగంలో సమూల మార్పులు తీసుకువస్తూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టి జి ఎస్ పి డి సి ఎల్ సిఎండి ముషారఫ్ తెలిపారు. సోమవారం టి జి ఎస్పీడీసీఎల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఎం దామోదర్ రెడ్డి, ప్రతినిధులు భరద్వాజ్, అచ్యుత్, నరేందర్ లు సిఎండి ముషారప్ ను మింట్ కాంపౌండ్ లోని ఆయన ఛాంబర్ లో కలిసి బిల్లింగ్ లో ఉన్న పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం డి ముషారఫ్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యుత్తు వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా టి జి ఎస్పీడీసీఎల్ పరిధిలో గల పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు ఆధునికరిస్తున్నామన్నారు. విద్యుత్ రంగంలో నూతన టెక్నాలజీని అనుసంధానం చేస్తూ సరఫరా, బిల్లింగ్, కలెక్షన్లో మార్పు చేస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ వినియోగ బిల్లును సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ రంగంలో అనేక మార్పులు తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రైవేట్ బిల్లింగ్ అసోసియేషన్లు సంయుక్తంగా పనిచేసే ప్రతి నెల యాజమాన్యం సూచించిన ఆరో తేదీ నాటికి పూర్తి చేయాలని సీఎం డి ముషారఫ్ ఆదేశించారు. బిల్లింగ్ లో ప్రస్తుతమున్న సాఫ్ట్వేర్ మరింత ఆధునికరించి వినియోగదారులకు త్వరితగతిన బిల్స్ ఇంటికి చేర్చే విధంగా మార్పులు తెస్తున్నామన్నారు. కలెక్షన్ లో నగదు రహిత వసూలు కోసం నూతన యాంత్రికరణ ను ప్రవేశపెడుతున్నామన్నారు. భవిష్యత్తులో నగదు రహిత విద్యుత్ బిల్లు వసూలుకు శ్రీకారం చుడుతున్నామన్నారు.



టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్‌తో స్పాట్ బిల్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం దామోదర్ రెడ్డి

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి
## నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించాం

జనగామ, జులై 28(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని 7 మండలాల కు గాను 3500 ఇండ్లు కేటాయించగా జనగామ జిల్లాలోని 5 మండలాలలో 2486, హన్మకొండ జిల్లాలోని 2మండలాలలో 1014 ఇండ్లు చేపట్టడం జరిగిందన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలలోని ఇందిరమ్మ ఇల్లు ఫేజ్-1, 2 లలో చేపట్టిన నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్ధిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్ధిదారులును ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. ఇప్పటి వరకు మంజూరు అయిన ఇళ్లన్ని 100శాతం పనులు ప్రారంభం కావాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి సిద్ధంగా



లేనివారికీ నోటీసులు ఇవ్వాలని, ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకూడదని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే లబ్ధిదారులకు వివరించాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవలని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికీ డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పునాదిలో మట్టి నింపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్థానికంగా ఇసుక, మట్టి తరలించుకోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు అనుమతి ఇవ్వాలని అలాగే అక్రమంగా తరలింపుకు పాల్పడితే ఉపేక్షించవద్దని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నియోజకవర్గంలో ఈ నెల 31వరకు 90శాతనికి పైగా గ్రౌండింగ్ కావాలని అన్నారు. కొంత మంది సాంక్షన్ ప్రొసీడింగ్ రాకముందే పునాది నిర్మాణం చేసుకున్నారని, వారికి సైతం బిల్లులు వచ్చే విధంగా అధికారులుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి లబ్ధిదారుడు ఇంటిని నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, అదే విధంగా ఇతరత్రా సమస్యలు రాకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీఓ వెంకన్న, హౌసింగ్ పిడి లు, జనగామ మత్రు నాయక్, హన్మకొండ సిద్దార్థ, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఎంపిడిఓ లు, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కరెంటు సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం



నవాబ్ సాబ్ కుంట ప్రాంతంలో విద్యుత్ సమస్యలు పరిశీలిస్తున్న ఎస్ ఈ శ్రీరామ్ మోహన్




వట్టేపల్లిలో విద్యుత్తు వినియోగదారుల నుండి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డి ఈ రత్నాకర్ రావు



మైలర్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ లో సమస్యలు తెలుసుకుంటున్న డి ఈ రత్నాకర్ రావు

## ఎస్ ఈ శ్రీరామ్మోహన్
## ట్విట్టర్, 1912 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

రాజేంద్రనగర్, జూలై 28(నమస్తే ఉదయం) కరెంటు వినియోగదారుల నుండి క్షేత్రస్థాయిలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ పి రత్నాకర్ రావు లు సూచించారు. సోమవారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని మైలార్దేవ్ పల్లి సెక్షన్ ల లో అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, శాస్త్రీపురం అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్ బాబు ల తో కలిసి ఆశమాబాద్, క్రిస్టల్ టౌన్లలో 1912, ట్విట్టర్లో విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ఇ శ్రీరామ్మోహన్ మాట్లాడుతూ... ప్రజలు విద్యుత్తు సరఫరా ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా విద్యుత్తు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. డివిజనల్ ఇంజనీర్ రత్నాకర్ రావు మాట్లాడుతూ... టిజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామన్నారు. విద్యుత్తు వినియోగదారులు అధికారులకు సహకరించి సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు. ట్విట్టర్, 1912 కు వచ్చిన విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.

# మోడీ కాదు... రాహుల్ కన్వర్టెడ్

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి...

రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

# పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్!

మొదటి పేజీ తరువాయి...

సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు.




## కవి, కళాకారుడు మాన్యపు బుజేందర్‌కు
# ఘన సన్మానం

జనగామ, జులై 28 (నమస్తే ఉదయం): తెలుగు సారస్వత పరిషత్, తెలంగాణ పోలీస్ శాఖ, జ్యోతి జాతీయ దినపత్రికల ఆధ్వర్యంలో పోలీస్ అధికారుల మెస్,మాసబ్ ట్యాంక్ హైదరాబాదులో పోలీసులు- సామాజిక బాధ్యత అనే అంశంతో నిర్వహించిన కవి సమ్మేళనంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన సామాజిక కవి,కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు బుజే%శీ%దర్ పాల్గొని కవితా గానం చేయగా ఎం రమేష్ రెడ్డి ఐ జి పి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, నాంపల్లి వెంకట సాయి సీఈవో జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక, కేశిరాజు రాంప్రసాద్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు సారస్వతా పరిషత్, ఎస్పీ కారం శంకర్, తదితర పెద్దల చేతుల మీదుగా మెమెంటో,సర్టిఫికెట్ తో ఆదివారం ఘనంగా సన్మానించి బుజే%శీ%దర్ ను అభినందించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మంది కవులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. జనగామ జిల్లాకు చెందిన కవులు కళాకారులు సాహితీవేత్తలు బమ్మెర గ్రామ ప్రజలు బుజే%శీ%దర్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐజిపి రమేష్ రెడ్డి మాట్లాడుతూ మొదటిసారిగా ఫ్రెండ్లీ పోలీసులు కవులతో కలిసి కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామం అని అన్నారు. ముందు ముందు కూడా కవులు పోలీసులు కలిసి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టుటకై గంజాయి, గుట్కా,మాదకద్రవ్యాలను, మహిళలపై జరుగుతున్న అరాచకాలను రూపమాపుటకై శాంతి భద్రతలను కాపాడుటకై కవులు కలాలను కదిలించాలని కవులకు పిలుపునిచ్చారు.

# పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

మొదటి పేజీ తరువాయి...

చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదనే విధానాన్ని ఇండియా అనుసరిస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై పోరు కేవలం ఆపరేషన్ సిందూర్‌కు పరిమితం కాదని, దేశ ప్రజలు, వారి ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. జాతీయ భద్రతపై భారత్ దృఢ వైఖరి కొనసాగిస్తుందని, పాకిస్థాన్ జాతీయులకు వీసా ఆంక్షలు కొనసాగుతాయని వివరించారు. ఉగ్రవాదం ముప్పును ఎదుర్కొనేందుకు అనుసరిస్తు విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్

కొత్తకోట, జూలై 28(నమస్తే ఉదయం) జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. సమిష్టంగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో గెలుపు సాధించాలని కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ , మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పిజే బాబు అన్నారు. సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం కొత్తకోట మండలం వడ్డెవాట,తాండాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంస్థలు కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్ అధ్యక్షతన ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీచ్ పల్లి యాదవ్ మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ నాయకులను కార్యకర్తలను కలుపుకొని స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిచే లక్ష్యంగా పనిచేయాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని కోరారు. మాజీ జెడ్పిటిసి డాక్టర్ పీజే బాబు మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా పనిచేయాలన్నారు.అనంతరం మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. మాజీ ఎంపీటీసీ ఉదరి వెంకటన్న వర్ధంతి సందర్భంగా కుమారుడు విష్ణు విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ పి.అరుణ శ్రీనివాస్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ,బోయెజ్ , మాజీ సి డి సి చైర్మన్, మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, చర్లపల్లి మాజీ సర్పంచ్ సూది రెడ్డి శేఖర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , రావుల కర్ణాకర్ రెడ్డి , మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంత రమణ , కానయపల్లి గోకరన్న . భాను ప్రకాశ్ రెడ్డి, భూపని రాజు, శ్రీనివాసులు, అడ్వకేట్ మునగారి కృష్ణ, మండ్ల తిరుపతయ్య, బలరాం నారాయణ తదితరులు పాల్గొన్నారు.




టీబీ వ్యాధి గ్రస్థులకు ఉచిత న్యూట్రిషియాన్ కిట్లను పంపిణి చేసిన జిల్లా కలెక్టర్

# టీబి రహిత జిల్లాకి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, జులై 28 (నమస్తే ఉదయం): టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సోమవారం జనగామ జిల్లా ఐఎంఏ సహకారంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ క్షయ వ్యాధి రోగులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపట్టింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరై 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రకారం ప్రతి లక్ష మంది జనాభా కి 204 మందికి క్షయ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని...మన జిల్లాలో క్రిందట సంవత్సరం 1051 మందిని క్షయ వ్యాధిగ్రస్తులుగా నమోదు అయ్యారన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 361 మందికి క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించారని..2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధి రహిత భారతదేశాన్ని చేయుటకు లక్ష్యంలో భాగంగా.. టీబి ముక్త్ భారత్ అభియాన్ క్రింద టీబి సోకే అవకాశం ఉన్న 1,20,000 మందికి గాను 64,261 మందికి క్షయ వ్యాధి పరీక్షలు, ఎక్స్- రే, నాట్, సైటీబీ పరీక్షలు ద్వారా స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.అందులో 43 మందిని టీబీ వ్యాధిగ్రస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి చికిత్సకు మంచి మందులతో పాటు మంచి పోషకాహారం కూడా అవసరమని అన్నారు, ఇట్టి న్యూట్రిషన్ కిట్ ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులకు మంచి పోషకాహారం లభించి చికిత్సకు ఎంతో సహకారిగా ఉంటుందని తెలిపారు.అలాగే క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండా చికిత్స తీసుకున్నట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు లేని ఎడల చికిత్సకి లొంగని వ్యాధిగా మారుతుందని అప్పుడు ఈ చికిత్స ఇంకా పని చేయక రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఎమ్ఎచ్ఓ మల్లిఖార్జున రావు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లవ కుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగామ్ అధికారులు డాక్టర్ శ్యామ్, డాక్టర్ కమలహాసన్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కవి,రచయిత, సాహితీ రత్న డా.వేము వందనంకు ప్రశంసాపత్రం

రాజేంద్రనగర్, జూలై 28 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమ భవాని కాలనీకి చెందిన రిటైర్డ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగి, కవి రచయిత వేము వందనం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మహా కవి దాశరథి , డా సి నారాయణ రెడ్డి ల జయంతి వేడుకలను తెలుగుభాష



చైతన్య సమితి, తెలంగాణా సాహిత్య అకాడమీ, వివేకానంద డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించారు. ఈ కవి సమ్మేళనం లో కవి, రచయిత, సాహితీ రత్న డా వేము వందనం తన స్వీయ కవిత " స్ఫూర్తి ప్రదాత" చదివి నందుకు గాను సన్మానం తో పాటు ప్రశంసా పత్రాన్ని ముఖ్య అతిథి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి, సభాధ్యక్షులు, పి బడే సాబ్, గౌరవ అతిథి, డాక్టర్ రాధా కుసుమ చేతుల మీదుగా అందుకున్నారు.తెలంగాణ అత్యుత్తమ కవి దాశరథి, సినారె ఒకే నెలలో పుట్టడం కళామతల్లి అందించిన ఓ అమూల్య వరమని,వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన మూడు సంస్థల అధినేతలకు డా వందనం కృతజ్ఞతలు తెలిపారు.

# శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక





పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

బుద్వేల్, జూలై 28(నమస్తే ఉదయం): పూర్వ విద్యార్థుల పలకరింపులు,పులకరింపులతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం సంతోషంగా గడిపారు. పదవ తరగతి పూర్తై 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గత నాటి స్మృతులను నెమరువేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా చేపట్టారు. 18సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అప్పటి మిత్రులంతా నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ అందరూ ఆనందంగా గడిపారు. విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణం నెలకొంది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి,ఇస్మాయిల్, శైలజ, జంగాచారి, కిషన్,లవలక్ష్మి, జయశ్రీ,గణేష్,చారి, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్మలు,తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ ఎం సంగీత గౌరీశంకర్

## అత్తాపూర్ డివిజన్‌లో రూ.1.4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

బుద్వేల్, జూలై 28(నమస్తే ఉదయం): అత్తాపూర్ డివిజన్‌లో రూ.1.4 కోట్లతో చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్‌తో కలసి రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సోమవారం ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. తేజస్వినీనగర్ కాలనీ, లక్ష్మీనగర్, రెడ్డి బస్తీ, సిక్ చావుని ప్రాంతాలలో రూ. 91లక్షలతో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్, ప్యాచ్ వర్క్ పనులను చేపట్టారు. అత్తాపూర్ లో రూ. 49లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరిస్తు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలనన్నింటిని పరిష్కరిస్తున్నామన్నారు. ఈ పనులన్ని పూర్తియితే అత్తాపూర్ డివిజన్ లోని ప్రజలకు చాలా వరకు కష్టాలు తగ్గుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చాలా అవసరం అని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, జలమండలి జనరల్ మేనేజరు సాయిలక్ష్మి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ నరేందర్ గౌడ్, బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. కొమురయ్య, నాయకులు ఎం.భాస్కర్ గౌడ్, గొరిగె రాజు పహిల్వాన్, సరిత తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం

## చైతన్య విలాస్ కాలనీ రామాలయంలో గణపతి హోమం

బుద్వేల్, జూలై 28(నమస్తే ఉదయం):రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ చైతన్య విలాస్ కాలనీలో కొలువుదీరిన హనుమత్ సేవిత శ్రీ సీతారామ చంద్రస్వామీ దేవాలలయం లో సోమవారం సోమవారం గణపతి హోమం జరిగింది. గణపతి హోమంలో భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, అన్న ప్రసాద వితరణ, బుధవారం చక్ర స్నానము సేవ, సాయంత్రం శాంతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు శాంతిలాల్ జోషి, పద్మశ్రీ, జె.మహేశ్, డి.రాజేశ్ కుమార్. ఆదర్శ శుక్లా లు తెలిపారు.



ఎమ్మెల్యే, కార్పొరేటర్ లను సన్మానిస్తున్న లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ వాసులు

## పౌర సంఘాలు కలిసి రావాలి

**సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి.. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**

బుద్వేల్, జూలై 28(నమస్తే ఉదయం): ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలంటే పౌర సంఘాల భాగస్వామ్యం అత్యవసరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ లో సోమవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ సంగీతకు లక్ష్మి రామ్ హరణ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం, పౌర సంఘాల క్రియాశీలక పాత్ర వల్ల ప్రభుత్వ చేపట్టి సంక్షేమ పథకాలు మరింత ఫలితాన్ని ఇస్తాయని అన్నారు. ప్రభుత్వంతోపాటు పౌర సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయం లోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయంలో అందరు కలిసి అభివృద్ధికి చేయూతనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సంఘాల నాయకులు, లక్ష్మి హరన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇది రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఆగస్టు 2వ తేదీన వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం

**519 మందికి పట్టాలు, 29 మందికి బంగారు పతకాలు,**

**ఇద్దరికి నగదు పారితోషికాలు**

**హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,**

**ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్**



వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం

బుద్వేల్, జూలై 28 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం ఆగస్టు 2వ తేదీన రాజేంద్రనగర్ లోని వర్శిటీ ఆడిటోరియ ంలో నిర్వహించనున్నట్లు వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్నాతకోత్సవం లో 519 మంది యూజీ, పీజీ, పీహెచ్ విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర గవర్నర్, వర్శిటీ చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షత జరుగనున్న ఈ స్నాతకోత్సవంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఎల్ జాట్ ముఖ్య అతిథిగా పాల్గొని స్నాతకోత్సవ ప్రసం గం చేయనున్నారన్నారు. ఈ స్నాతకోత్సవం ద్వారా 322 మహిళలు. 197 మంది పురుషులు పట్టాలు అందుకోనున్నారని. వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు బం గారు పతకాలను అందజేయనున్నామన్నారు. ఇద్దరు పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు రూ.25 వేల చోప్పున నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందన్నారు. వీరితో పాటు 20 మంది అం డర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కూడా బంగారు పతకాలను అందజేయడం జరుగుతుం దన్నారు.

## ఫ్రిజ్‌ను తెరవడానికి హ్యాండిల్ పట్టుకోగా కరెంటు షాక్ తగిలి ఓ మహిళ మృతి



లావణ్య

బుద్వేల్, జూలై 28(నమస్తే ఉదయం): ఇటీవల కురిసిన వర్షాలకు రేకుల ఇంటి గోడలకు పదును వచ్చి కరెంటు షాక్ రావడం, ఆ ఇంట్లోని ఫ్రిజ్ తెరువడానికి హ్యాండిల్ పట్టుకోగా షాక్ వచ్చి ఓ మహిళ మరణించిన సంఘటన ఇది. ఈ సంఘటన సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఎర్రబోడ లో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి.... హైదర్ గూడ ఎర్రబోడ లో బి. లావణ్య(38) కుటుంబం నివాసం ఉంటుంది. లావణ్య భర్త 11 సంవత్సరాల క్రితం మరణించడం తో కుమార్తెతో కలసి ఉ ంటుంది. వీరిది రేకుల ఇల్లు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి గొడలకు పదును వచ్చింది. ఆ ఇంటికి ఎర్త్ లేదు. సోమవారం ఉదయం లావణ్య ఇంట్లో ఉన్న ఫ్రిజ్ ను తెరవడానికి హ్యాండిల్ పట్టుకుంది. అంతలో అమెకు షాక్ తగిలి క్రింద పడిపోయింది. ఇంట్లోనే ఉన్న కూతురు పూజిత (17) తల్లిని కాపాడటానికి ప్రయత్నించగా అమెకు కూడా షాక్ తగిలిం ది. దీంతో తల్లిని ఆమె విడిచిపెట్టింది. పక్కనే నివాసం ఉంటే బందువులు పద్మారావు కు సమాచారం ఇవ్వగా ఆయన వచ్చి స్థానికంగా ఉండే ఓ ప్రైవేటు అసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే లావణ్య మరణించిందని డాక్టర్లు చెప్పారు. కేసు ను రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




ఆరాంఘర్ బస్ పాస్ కౌంటర్ వద్ద వేచి ఉన్న విద్యార్థులు.. మహేష్

## సర్వర్ డౌన్‌తో బస్ పాస్ రెన్యువల్ కోసం వచ్చిన వారి ఇబ్బందులు

బుద్వేల్, జూలై 28(నమస్తే ఉదయం) : ఆరాంఘర్ బస్ పాస్ కౌంటర్ వద్ద సోమవారం ఉదయం నుంచి మద్యాహ్నం వరకు సర్వర్ డౌన్ ఉండటంతో విద్యార్థులు, బస్ పాస్ రెన్యూవల్ కోసం వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దూర ప్రాంతాల నుంచి బస్ పాస్ రెన్యూవల్ కోసం వచ్చిన వారు సర్వర్ డౌన్ ఉ ందని తెలిసి ఏమి చేయక వెనుదిరిగి వెళ్లిపోయారు. ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం 1:30 గంటల వరకు బస్ పాస్ కౌంటర్ సర్వర్ డౌన్ తో పనిచేయలేదు. ఆ తర్వాత సర్వర్ పనిచేసినప్పటికి సిస్టమ్ మళ్లీ మళ్లీ జంప్ అవుతుండటంతో విద్యార్థులు, పాస్ హోల్డర్లు ఇబ్బందులు పడ్డారు. బస్ పాస్ కౌంటర్ లో ఫోటో దిగడానికి ఉన్న కెమెరా కూడా సరిగా పనిచేయడం లేదు. అందులో ఫోటో దిగితే సరిగా రావడం లేదని బస్ పాస్ హోల్డర్లు అంటున్నారు

**బస్ పాస్ సర్వర్ రాకపోవడం బాధాకరం : మహేశ్, విద్యార్థి :**

నా బస్ పాస్ 26వ తేదీతో ముగిసింది. సోమవారం రెన్యూవల్ కోసం వచ్చాను. మద్యాహ్నం వరకు బస్ పాస్ కు సంబందించిన సిస్టమ్ లో సర్వర్ డౌన్ ఉంది. దీంతో ఇబ్బందిగా మారింది. మళ్లీ రావాలంటే సమయం పడుతుంది. సర్వర్ డౌన్ కాకుండ చూసుకోవాలి.

సోమవారం బస్ పాస్ కౌంటర్ లో సర్వర్ డౌన్ కావడం వల్ల కొంత ఇబ్బందులు : అంజయ్య, బస్ పాస్ కౌంటర్ ఇంచార్జి సోమవారం బస్ పాస్ కౌంటర్ లో సర్వర్ డౌన్ అయ్యింది. ఈ సమస్య నగర వ్యాప్తంగా ఉంది. బస్ పాస్ కౌంటర్ లో కెమెరా సరిగా రావడం లేదని తెలిసింది. కొత్త కెమెరాను ఏర్పాటు చేస్తాం.




అక్షిత్ రెడ్డి మృత దేహం

## ఈసా కాలువ మొండి కత్వ వద్ద గల్లంతైన అక్షిత్ రెడ్డి మృత దేహం వెలికితీత

బుద్వేల్, జూలై 28(నమస్తే ఉదయం): హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు ఉన్న ఈసా కాలువ మొండి కత్వ వద్ద ఆదివారం స్నేహితులతో కలసి ఫోటోలు దిగడానికి వచ్చి గల్లంతైన అక్షిత్ రెడ్డి (20) మృతదేహాన్ని సోమవారం డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. యవకుని మృతదేహానికి రాజేంద్రనగర్ పోలీసులు ఉ స్మానియా మార్చురీ లో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. జీడిమెట్ల జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెం దిన రవీందర్ రెడ్డి కుమారుడు అజీజ్ నగర్ లోని వీజేఐటీ లో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న అక్షిత్ రెడ్డి తన స్నేహితులైన రోహిత్, పవన్, అనిల్ లతో కలసి ఇన్స్టాగ్రామ్ లో రాజేంద్రనగర్ సర్కిల్ జన చైతన్య వాటర్ ఫాల్స్ ను చూడటానికి వచ్చి ఫోటోలు దిగుతు ఈసా కాలువలో పడిన సంగతి తెలిసిందే. కుమారుని మృతదేహాన్ని చూసి అక్షిత్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి బోరున విలపించారు. ఒక్కాగానొక్క కుమారున్ని కష్టపడి చదివిస్తున్నామని, హాస్టల్ లో ఉండి చదువుకునే కుమారుడు సెలవులకు ఐదు రోజులకని ఇంటికి వచ్చి ఇలా శవమై కనిపిస్తాడని అనుకోలేదన్నారు. హాస్టల్ కు వెళ్లాల్సిన రోజు మార్చురీకి వెళ్తుండటం బాధాకరమన్నారు.

## ఘనంగా మమత, సందీప్ యాదవ్‌ల నిశ్చితార్థ వేడుక

బుద్వేల్, జూలై 28 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ భవాని కాలనీ వాస్తవ్యులు, ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల చైర్మన్, భవాని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ యాదవ్, సుధ ల ప్రథమ కుమార్తె డాక్టర్ మమత నిశ్చితార్థము సోమవారం సాయంత్రం గోపాల్ యాదవ్, సుగుణ ల కుమారుడు సందీప్ యాదవ్ తో ఘనంగా జరిగింది. సాతంరాయి రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో నిశ్చితార్థ వేడుక జరిగింది. నిశ్చితార్థ వేడుక లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం యాకాద్రి, ఉ ద్యోగ సంఘాల నాయకులు ఎస్ యాదయ్య ముదిరాజ్, ఎం రాజు, ఎస్ జయరాం, ఎస్ కె నజీర్, జి పరమేశ్, భిక్షపతి, జి అంజయ్య గౌడ్, సామ అమృత్ రెడ్డి, కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎ నయీం లు పాల్గొన్నారు.

మమత బి సందీప్ యాదవ్‌ల నిశ్చితార్థ వేడుక లో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్ బాల్య మిత్రులు

**నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్ బాల్య మిత్రులు :**

ఎం శ్రీనివాస్ యాదవ్ కుమార్తె డాక్టర్ మమత నిశ్చితార్థ వేడుక లో ఆయన చిన్న నాటి స్నేహితులు బి వేణు గోపాల్ గౌడ్, సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సామ సుమన్ రెడ్డి, ఎం శివ కుమార్, ఎం రాంబాబు యాదవ్, ఎం విజయ్ కుమార్, మంజూర్ అహ్మద్, బి ఆంజనేయులు, పి శ్రీనివాస్, బి శంకుస్వామి, సుధాకర్ గౌడ్, పెంటయ్య, వై సత్యనారాయణ, పి జనార్దన్ రెడ్డి, జి చిమన్ లాల్, అప్పారెడ్డిగూడెం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ ఆఫీస్‌లో దొంగలు పడారు?

## కంప్యూటర్‌లు చోరీ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 28(నమస్తే ఉదయం)జిల్లా కేంద్రంలోని జిల్లా పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో దొంగలు పడ్డారు. ఆఫీస్ తలుపులు పగులగొట్టి కంప్యూటర్ లు, ప్రింటర్‌లు ఎత్తుకెళ్లారు. గద్వాల క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం ఆఫీస్ పనులు ముగించుకున్న అనంతరం ఆఫీసుకు తాళాలు వేసి వెళ్ళామన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం ఉదయం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కబీర్ దాస్ కార్యాలయానికి చేరుకోగ ఆఫీస్ డోర్ తాళాలు పగలగొట్టి ఉన్నాయని గ్రహించాడు. కార్యాలయం డోర్ సైతం తెరిచి ఉండటంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా కంప్యూటర్ ప్రింటర్ తో పాటు పలు సామాగ్రిని అపహరించినట్లు గుర్తించారు. క్వాలిటీ కంట్రోల్ గదిని పరిశీలించగా ఆ కార్యాలయం తాళాలు సైతం పగలగొట్టి కంప్యూటర్ సంబంధిత సామాగ్రిని ఎత్తుకెళ్లారు. ఈ మేరకు కంప్యూటర్లు చోరీకి గురి కావడంతో గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.





**ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై**

పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో కంప్యూటర్లు చోరీ గురైన ఘటనపై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయగా ఎస్సై కళ్యాణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గుర్తు తెలియని నిందితులు కంప్యూటర్ లు వివిధ సామాగ్రితో పాటు ఇంకా ఏమి ఎత్తుకెళ్లారా అనే విషయాలపై ఆరా తీశారు. క్లూస్ టీమ్ బృందం వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

**చోరీ చేసిందెవరు???**

జిల్లా పంచాయతీ సబ్ డివిజన్ కార్యాయాలో కంప్యూటర్ లతో పాటు సామాగ్రి చోరికి గురికావడంపై పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తంచేశారు. గతంలో డీపీఓ కార్యాలయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని విలువైన పత్రాలు దగ్ధమైన సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. అప్పట్లో డీపీఓ కార్యాలయంలో కొందరు అధికారులు, సిబ్బంది పాత్రపై అనుమానాలు వ్యక్తమైన ఇప్పటి వరకు ఆ ఘటనలో అసలు నిందితులను పట్టుకోకపోవడంపై ఇప్పటికీ అనుమానాలకు దారితీసింది. అదే తరహాలో జిల్లా పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు కేవలం కంప్యూటర్ లు చోరీకి పాల్పడటంపై ఇదీ కచ్చితంగా ఇంటి దొంగల పనే అయింటుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదీ ఏమైన ప్రభుత్వ కార్యాలయాల్లో సిసి కెమెరాలు పెట్టి, ఇలాంటి ఘటనలు పునారవృతంకాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# పత్తి విత్తన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

**సీడ్ కంపనీల ప్రతినిధులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**రైతుల సమస్యను తుమ్మల దృష్టికి తీసుకెళ్లిన మంత్రి జూపల్లి, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 28(నమస్తే ఉదయం)జిల్లాలో సీడ్ పత్తి సాగు చేసిన రైతులకు పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గద్వాల జిల్లా రైతులు సుమారు 50 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు డబ్బు చెల్లింపులు చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, సీడ్ కంపనీల ప్రతినిధులతో సచివాలయంలో మంత్రి తుమ్మల డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెల రోజుల్లోగా బకాయిలను రైతులకు వెంటనే చెల్లించాలని సీడ్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతుల లాభం, సౌకర్యం, వారి సంక్షేమమే మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జూలై 28, (నమస్తే ఉదయం బ్యూరో):హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని టేకులగూడెం గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల సి డబ్ల్యూ ఎం సి సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాచర్ల అరుణ - కుమారస్వామి, ఆరుముళ్ల భారతమ్మ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ఆడబిడ్డ కట్నం అందజేసి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేస్తూ వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో టేకులగూడెం గ్రామానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేసిన మేము నేడు అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ డివిజన్ కి మామునూర్ ఎయిర్పోర్ట్ తో అభివృద్ధిలో చాలా ముందుకు వెళ్తామన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అసత్యాలను, అబద్దాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. ఇటీవల బి డబ్ల్యు ఎం సి లో జరిగిన సమీక్ష సమావేశంలో దాదాపు 15 లక్షల రూపాయలు నిధులు ప్రతిపాదన పంపించామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ మీకు కర్రు కాల్చి వాత పెట్టడం తధ్యం అని, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒకటే అని ప్రజలందరికీ తెలుసన్నారు.అలాగే టేకులగూడెం గ్రామంలో ఉన్న పలు సమస్యలను దశల వారీగా వారీగా పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 28(నమస్తే ఉదయం) ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవాన్ని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి విద్యార్థులకు వివిధ ఔషధ మొక్కల ఉపయోగాలను వివరించారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతీ ఒక్కరి పాత్ర కీలకం అని వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసాద్ , ఈ సి ఓ క్లబ్ కన్వీనర్ దేవుజ, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ జగన్ మోహన్, అధ్యాపకులు వనిత, సమత. వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో యువత సాధికారతపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**



వరంగల్ జులై 28, ( నమస్తే ఉదయం బ్యూరో): తెలంగాణలో యువత సాధికారతపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలనీ, తెలంగాణ రాష్ట్రంలో యువత సాధికారతకు కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలపై లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యవస్థాపకత లక్ష్యంగా తీసుకొచ్చిన పథకాల వివరాలను తెలియ చేయాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ మేరకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ యువ సశక్తికరణ్ కార్యక్రమ్ , నేషనల్ సర్వీస్ స్కీమ్ మైభారత్ వంటి కార్యక్రమాలు తెలంగాణలో అమలవుతున్నాయని వివరించారు. మైభారత్ 2025-26 వార్షిక ప్రణాళికలో భాగంగా వరంగల్ సహా రాష్ట్రంలోని జిల్లాల్లో ఏక్ పెడ్ మా కే నామ్, స్కిల్స్ ఫర్ సక్సెస్, జిల్లా స్థాయి క్రీడా పోటీలు, విక్షిత్ భారత్ %-% యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇక తాజాగా ప్రకటించిన 2 లక్షల కోట్ల ప్రధానమంత్రి ప్యాకేజీ ద్వారా ఐదేళ్లలో 4.1 కోట్ల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా, పిఎమ్ఈజీపీ, స్కిల్ ఇండియా మిషన్ వంటి జాతీయ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో మరింత వేగవంతం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ కలిగిన యువత ఉన్నారని తెలిపారు. వారికి సరైన అవకాశాలు కల్పిస్తే, వారు జాతీయ అభివృద్ధికి దోహదపడతారని తెలియజేశారు. రాష్ట్ర యువతకు ప్రాముఖ్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# మీ-సేవ కేంద్రాల ద్వారా మరిన్ని సేవలు

**ఈ జిల్లా మేనేజర్ శివ**



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 28(నమస్తే ఉదయం) ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇందులో భాగంగా తాజాగా వివాహ రిజిస్ట్రేషన్లు, మార్కెట్ విలువ సర్టిఫికెట్లు జారీకి స్లాట్ బుకింగ్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని ఈ - జిల్లా మేనేజర్ శివ ఒక ప్రకటనలో తెలిపారు. వివాహ రిజిస్ట్రేషన్, మార్కెట్ వాల్యుయేషన్ పత్రాలను ఈ రోజు నుండి మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని పొందవచ్చన్నారు. ఇందుకోసం యువతి, యువకులు తమ ఆధార్, వయస్సు ధృవీకరణ, ఇరువైపుల వారి పెళ్లి పత్రికలు, తల్లిదండ్రుల వివరాలు, రెండు పెళ్లి ఫోటోలు, ముగ్గురు సాక్షుల ఆధార్ కార్డులు మీసేవ కేంద్రంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. గృహ నిర్మాణాలు బ్యాంకు రుణాల కోసం వ్యవసాయేతర భూములకు మార్కెట్ విలువను నిర్ధారించే వాల్యుయేషన్ ధ్రువపత్రాలను గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మాన్యువల్ గా తీసుకోవాల్సి ఉండేదని, ప్రస్తుతం వీటిని కూడా మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకొని పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం ఆధార్ కార్డు, ఇల్లు, స్థలం డాక్యుమెంట్లు, పన్ను రసీదు అందజేయాల్సి ఉంటుందని అన్నారు. ఇట్టి సేవలను ప్రజలకు అందించే విధంగా సోమవారం గూగుల్ మీట్ ద్వారా మీసేవ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మీసేవ లో నూతనంగా కల్పించిన అదనపు సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అప్రేష్ కుమార్ సింగ్ పుష్పగుచ్చం అందజేస్తున్న న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

# రాష్ట్ర హైకోర్టు నూతన చీఫ్ జస్టిస్ ఆప్రేష్ కుమార్ సింగ్

**శుభాకాంక్షలు తెలిపిన న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం**

హైదరాబాద్, జూలై 28(నమస్తే ఉదయం) ఇటీవల నూతనంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు శాశ్వత చీఫ్ జస్టిస్ అప్రేష్ కుమార్ సింగ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ఛాంబర్ లో చాంబర్లో న్యాయశాఖ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో అఖిలభారత అధ్యక్షులు బోధ లక్ష్మారెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర సంఘం అధ్యక్షులు సుబ్బయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ రావు , రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. కోటిశ్వర్ రెడ్డి , రాష్ట్ర సహా కార్యదర్శి కోడుమూరు నల్లా రెడ్డి , సిటీ సివిల్ కోర్టు ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ , రాష్ట్ర మహిళా ప్రతినిధి వంశీ లత, నరేష్ రాకేష్ తదితరులు మర్యాదగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ అధ్యక్షులు , రాష్ట్ర అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి తమ సమస్యలు చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా న్యాయశాఖ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ , పదవీ విరమణ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర బిల్లులను రాష్ట్ర ప్రభుత్వంచే త్వరితగతిన మంజూరు చేయించాలని కోరారు. ఆఫీస్ కొరకు ఖర్చు పెట్టిన 132 హెడ్ క్రింద ఖర్చు పెట్టిన బిల్స్ , ఎలక్ట్రిసిటీ బిల్స్ కూడ మంజూరు కావడం లేదని విన్నవించారు. జి.పి.ఎఫ్ సబ్స్క్రిప్షన్ ద్వారా నెల నెలవారీగా వారి వారి ఖాతాలో జమ చేసుకుంటున్న ఉద్యోగుల నిధులను పార్ట్ ఫైనల్ కింద మంజూరు అయినప్పటికీ దాదాపు సంవత్సరం, సంవత్సరంనర నుండి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం లేదని అంశాన్ని పరిశీలించి మంజూరు చేయించవలసిందిగా చీఫ్ జస్టిస్ ను కోరారు. మెడికల్ రీయంబర్స్మెంట్ న్యాయ శాఖ ఉద్యోగులకు జుడిషల్ ఆఫీసర్లకు సమానంగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు అన్ని విషయాలకు నూతన చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించి వాటిని పరిష్కరించేందుకు వ్యక్తిగత కార్యనిర్వాహణాధికారికి సూచించారు.

# స్కూల్ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

గట్టు, జూలై 28(నమస్తే ఉదయం)స్కూల్ బస్సు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం గట్టు మండలం బల్గెరలో చోటు చేసుకుంది. స్థానికులు, గట్టు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గట్టు మండలం బల్గెర గ్రామానికి చెందిన బజారన్న(60) అనే వ్యక్తి సోమవారం బల్గెర గ్రామంలో గల బతలయ్య దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో బల్గెర చౌరస్తాలో అయిజకు చెందిన లయోలా స్కూల్ బస్సు డ్రైవర్ బస్సుని అతివేగంగా నడపడంతో నడుచుకుంటు వెళ్తున్న బజారన్న ను ఢీ కొట్టాడు. దీంతో బజారన్న బస్సు టైర్ కింద పడటంతో తీవ్రగాయాలు కాగ చికిత్స కోసం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారు. బజారన్న మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బజారన్న కుమారుడు డీఆర్ రమేష్ నాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కేటి మల్లేష్ తెలిపారు.ం




# శ్రావణ నాగుల చవితి పూజలు నిర్వహించిన సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు

కొత్తకోట, జూలై 28(నమస్తే ఉదయం) శ్రావణ మొదటి సోమవారం నాగుల చవితి సందర్భంగా రామకృష్ణాపురం గ్రామ శివాలయంలో గ్రామ మాజీ పటేల్ స్వర్గీయ మూలమల్ల వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులు నాగుల చవితి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మూల మళ్ళ భాగ్యమ్మ సత్య నారాయణ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మూల మల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి,బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు మూల మళ్ళ సరస్వతమ్మ యుగంధర్ రెడ్, సీనియర్ జర్నలిస్టు మూలమల్ల జయసింహారెడ్డి లు పాల్గొన్నారు.




# దూషించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విద్యుత్ లైన్‌మెన్

గద్వాల జిల్లా(కేటిదొడ్డి), జూలై 28(నమస్తే ఉదయం) కరెంటు బిల్లు బకాయిలు చెల్లించమన్నందుకు ఓ ఇంటి యజమాని విద్యుత్ లైన్‌మన్‌ను బండ బూతులతో దూషించాడు. ఈ ఘటన కేటిదొడ్డి పీఎస్ పరిధిలో జరిగింది. కేటిదొడ్డి మండలం ఉమిత్యాల, మైలగడ్డ గ్రామాలకు జూనియర్ విద్యుత్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మన్ ఉమిత్యాల గ్రామానికి చెందిన కుర్వ వీరన్న గత కొంతకాలంగా కరెంట్ బిల్లు చెల్లించడం లేదు. ఆదివారం ఇంటి యజమాని కుర్వ వీరన్న కు లైన్ మెన్ ఫోన్ చేసి ఇంటి కరెంటు బిల్లులు చెల్లించాలని, లేనిపక్షంలో కరెంటు సరఫర నిలిపివేసే అవకాశం ఉందని తెలిపారు. దీంతో ఇంటి యజమాని విద్యుత్ లైన్మెన్ లక్ష్మన్ ను ఇష్టాను సారంగా అసభ్యపదజాలంతో దూషించడంతో సోమవారం కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ వినియోగదారుడు బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనను దూషించిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లైన్ మెన్ కోరినట్లు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733